క్లుప్తంగా

సమతకు ప్రశంసాపత్రం అందజేత


గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న కోడి సమత

నూతనకల్ : మండలంలోని తాళ్లసింగారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కోడి సమత విద్యార్థి దశలో క్రీడల్లో కనబరిచిన ప్రతిభకుగాను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2022లో కర్నాటకలో నిర్వహించిన 29వ జాతీయ జూనియర్ కబడ్డీ పోటీల్లో రాష్ట్రం తరుపున పాల్గొని ఆల్ రౌండ్ ప్రతిభ కనబర్చడంతో ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు ఆమె తెలిపారు. గవర్నర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఎస్‌ఐకి సన్మానం


ఎస్‌ఐ క్రాంతికుమార్‌ను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : మండల నూతన ఎస్‌ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ రుద్ర క్రాంతికుమార్‌ను బీఆర్‌ఎస్ నాయకులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, యాకు నాయక్, గుగులోతు వెంకన్న, లింగమల్లు తదితరులు ఉన్నారు.

ఐద్వా రాష్ట్ర కమిటీకి ఎన్నిక


ఎన్నికైన విజయలక్ష్మి, జ్యోతి, సైదమ్మ

భానుపురి (సూర్యాపేట) : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీలో జిల్లా నుంచి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మద్దెల జ్యోతి, కోశాధికారి మేకనబోయిన సైదమ్మ, సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న జూలకంటి విజయలక్ష్మికి చోటు దక్కింది. ఈ మేరకు వారిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మాల మహానాడు కమిటీ ఎన్నిక

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో మాల మహానాడు నూతన గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా దార శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పెరుమాళ్ల విజయ్, కార్యదర్శిగా వంపు అమృతి, కోశాధికారిగా పేరుమాళ్ల లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా గుండ్ల పవన్‌కుమార్‌లతో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాలల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం హేయమైన చర్య


సమావేశంలో మాట్లాడుతున్న సీతయ్య

తుంగతుర్తి : విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గాదరి కిషోర్‌కుమార్ ఎమ్మెల్యేగా 10ఏళ్లల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ప్రజా నాయకుడని అన్నారు. నిరంతరం ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా పనిచేస్తున్న మా నాయకుడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవాక్కులు, చేవాక్కులు సరికాదన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంతలో సౌకర్యాలు కరువు

- వారాంతపు సంతలో కొరవడిన మౌలిక వసతులు
- ఆదాయం ఉన్నా పట్టించుకోని పంచాయతీ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


తుంగతుర్తిలో జరుగుతున్న వారాంతపు సంత

తుంగతుర్తి : ప్రతి సోమవారం నిర్వహించే తుంగతుర్తి సంతలో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వారాంతపు సంతకు జిల్లాలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వ్యాపారులు, ప్రజలు క్రయవిక్రయాలు చేసేందుకు వస్తుంటారు. ఈ క్రమంలో ఇక్కడ వ్యాపారం లక్షల్లో సాగుతుంది. సంతలో కూరగాయాలు, మేకల, గొర్రెల క్రయ, విక్రయాలు జరుగుతుంటాయి. ఇంతగా ఆదాయం వస్తున్న ఈ సంత నిర్వహణకు ప్రతి సంవత్సరం టెండర్లు నిర్వహిస్తారు. ఈ టెండర్ ద్వారా గ్రామపంచాయతీకి లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం ఈ సంవత్సరం రూ.6.80లక్షలకు సంత వేలం జరిగింది. లక్షల్లో ఆదాయం ఉన్న సంతలో సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం, విద్యుత్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఏ ఒక్కటి కూడా ఇక్కడ ఏర్పాటు చేయని పరిస్థితి నెలకొంది. దీంతో సంతకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. అలాగే మేకల, గొర్రెల సంత ప్రైవేట్ స్థలంలో నిర్వహిస్తుండడంతో స్థలం కొరతతో పాటు మౌలిక వసతులు లేకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. సంతకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని వ్యాపారులు కోరుతున్నారు. సంత నిర్వహణ సాయంత్ర 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఉంటుంది. ఈ సమయంలో ప్రజల రద్దీ అధికంగా ఉంటుంది. సంతలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో పాటు, దొంగలు సైతం తమ చేతివాటం చూపిస్తున్నారు. గతంలో పలువురి సెల్‌ఫోన్లు సంతలో చోరీకి గురైన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికై న స్పందించి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సంతలో మౌలిక వసతులు కల్పించాలని తుంగతుర్తి ప్రజలతో పాటు వ్యాపారులు కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



తుంగతుర్తిలో జరిగే వారాంతపు సంతలో మౌలిక వసతులు కల్పించాలి. సంతకు మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుంచి క్రయ విక్రయాలు జరిపేందుకు వేలాది మంది ప్రజలు వస్తుంటారు. సంతలో తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– గోపగాని రమేష్, తుంగతుర్తి

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి


సమావేశంలో పాల్గొన్న ఉద్యమకారులు

తిరుమలగిరి : తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఉద్యమకారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి నిర్బంధాలు, కేసులు, జైలు, ఆత్మబలిదానాలు చేసుకున్న ఉద్యమకారులకు గుర్తించి వారికి సరైన న్యాయం చేయాలన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి. 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది (6 గ్యారంటీలో ఒక పథకం), ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం ఖర్చు పూర్తి బాధ్యత ప్రభుత్వం భరించాలి, స్వాతంత్ర్య సమరయోధులకు ఏ విధంగా పింఛన్ ఇస్తున్నారో అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి. బస్‌సౌకర్యం ఉచితంగా కల్పించాలి, ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబాలకు రూ.25లక్షల ఆర్థికసాయం ప్రకటించాలి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సామ అంజిరెడ్డి, కోతి మాధవి, ఎండీ రహమాన్ అలీ, కొత్తగట్టు యాకయ్య, అబ్దుల్ గఫార్ ఖాన్, బైరెడ్డి ఏసిరెడ్డి, గడ్డం ఉదయ్, పేరాల యాదగిరి, వేల్పుల నర్సయ్య, సోమయ్య, రమేష్, నరేష్, వీరనారి, రామకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

అర్వపల్లి : ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఐదు డీఏలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని కొమ్మాల జెడ్పీహెచ్‌ఎస్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం డీఏలను, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బండారు శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


పెన్‌పహాడ్ : రాఘవరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన నారాయణ రాఘవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించారు. అదే విధంగా పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తూముల ఇంద్రసేనారావు, నాగులపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కొండ జానకిరాములు, పాండురంగయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్, మామిడి అంజయ్య, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండలి మల్లయ్య, మామిడి నాగయ్య, లింగయ్య, మురళీ, జగన్, జీడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

సూర్యాపేట : మండల పరిధిలోని రామ్లాతండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు వాంకుడోతు నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. గురువారం బాధితుడిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, ముదిరెడ్డి సంతోష్‌రెడ్డి, శంకరమద్ది రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సూర్యాపేటటౌన్ : నియోజకవర్గం వ్యాప్తంగా 30మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమ రద్దు చేసే వరకు పోరాడుదాం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చివ్వెంల : మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామంలో చేపడుతున్న ఎస్‌ఎంకే ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును రద్దు చేసే వరకు పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. గురువారం మండల పరిధిలోని కుడకుడ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాలని చూడగా, ముందస్తు అరెస్ట్ పేరుతో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్‌ను సూర్యాపేట టౌన్ పోలీసులు తెల్లవారుజామున అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారని అన్నారు. అక్రమ అరెస్ట్‌లతో పోరాటాన్ని ఆపలేరన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పు కలిగించి, వేలాది ఎకరాల భూములను బీడు భూములుగా మార్చే పరిశ్రమను రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, పిడమర్తి లింగయ్య, గులాం హుస్సేన్, మారసాని చంద్రకళ, సంతోషీమాతా, జయమ్మ, మోహన్, పద్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


మద్దిరాల : చందుపట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంఘబంధం సభ్యులు


అర్వపల్లి : కుంచమర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం మల్లేష్

మద్దిరాల : రైతులు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళ సంఘం అధ్యక్షురాలు యాటకారి ఉప్పమ్మతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీసీ రమేష్, కొమ్ము అంజయ్య, మమత, కళమ్మ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని కుంచమర్తి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఐకేపీ ఏపీఎం వలిశెట్టి మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరబెట్టి ధాన్యాన్ని శుభ్రం చేసి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ పద్మావతి, మాజీసర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, వీఓఏ మన్నె సుజాత, సంఘబంధం అధ్యక్షురాలు పంది స్వరాజ్యం, కె.మల్లమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్‌కె.జానిపాష, ధనకొండ, ఎం.సైదులు, లింగయ్య, కె.సైదులు బట్టు వెంకన్న, శంకర్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.


తిరుమలగిరి : బండ్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రశేఖర్

రైతులు మద్దతు ధర పొందాలి

తిరుమలగిరి : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని బండ్లపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నర్సింహారెడ్డి, అశోక్‌రెడ్డి, కిష్టునాయక్, సీఈఓ వెంకటకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సూర్యాపేట టౌన్ : ఆటో ఢీకొనడంతో గాయలపాలైన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం.. సూర్యాపేటకు చెందిన మహంకాళి కోటేశ్వరరావు(40) తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 20న శాంతినగర్ నుంచి విజయకాలనీలోని తన ఇంటికి వెళ్తుండగా వెనుక నుంచి ఆటో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్కు తరలించగా గురువారం ఉదయం మృతిచెందాడు. మృతుడి భార్య మహంకాళి నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ పోలీసులు తెలిపారు.

మంత్రి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదు


నాగారంలో మాట్లాడుతున్న నాయకులు


తుంగతుర్తిలో మాట్లాడుతున్న దొంగరి గోవర్ధన్

నాగారం : రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ లేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబుగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీనది పరివాహక ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలని ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే బీఆర్‌ఎస్ పార్టీకి పునాదులు లేకుండా లేచిపోతాయనే భయంతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్యయాదవ్, పసుపులేటి వెంకట్‌రెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, యారాల ఇంద్రసేనరెడ్డి, బయ్యం వెంకన్న, ఆలకుంట్ల బాలకృష్ణ, మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిషోర్‌కుమార్‌కు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన నేత వెంకట్‌రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ మూసీని ఎందుకు శుద్ధిచేయలేదో ప్రజలకు తెలియజేయాలన్నారు. గాదరి కిషోర్‌కుమార్ చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, అనోక్, కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు, బొంకూరి నాగయ్య, జనార్దన్, మాచర్ల అనిల్, మధు, సుమన్, రమేష్, శ్రీను, జటంగి లింగయ్య, అవిలయ్య, మధు పాల్గొన్నారు.

అర్వపల్లి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కిశోర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కేసాని రాహూల్ గురువారం వేర్వేరు ప్రకటనలో ఖండించారు.

నోరు అదుపులో పెట్టుకోవాలి

నూతనకల్ : రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని, నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, కట్టా మల్లారెడ్డి, తొనుకునూరి సైదులు, బాణాల సుదర్శన్‌రెడ్డి, పసుల అశోక్, భూరెడ్డి మధుసూదన్, లావుడ్యా సజ్జనాయక్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్ క్షమాపణ చెప్పాలి

మద్దిరాల : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట నాయకులు నలమాస ఉపేందర్, సుల్తాన్ నరేష్, మల్లారపు కాశయ్య, కసనబోయిన లింగమూర్తి, శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వెంకట్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలి

అర్వపల్లి : రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య డిమాండ్ చేశారు. అర్వపల్లిలో గురువారం కిశోర్ వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమావేశంలో దిర్శనపు కృష్ణమూర్తి, బైరబోయిన సైదులు, బద్దం యాదగిరి, పోలోజు మధు, కొమారి మల్లయ్య, రవి, ప్రవీణ్, విక్రం, నిరంజన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నూతనకల్ : దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. ధరలు తగ్గించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు దేశ వ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, బొజ్జ శ్రీను, అలీపురపు సంజీవరెడ్డి, తొట్ల లింగయ్య, పులసరి వెంకటముత్యం, అలీపురం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌మెన్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేత


తుంగతుర్తిలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు


ఆత్మకూర్ (ఎస్) : వాటర్‌మెన్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎస్ఈ

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తుంగతుర్తి, నాగారం మండలాలకు చెందిన గ్రామపంచాయతీ మంచినీటి సహాయకులకు 4రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సహాయకులకు సూచించారు. చేతిపంపుల, నీటి నిర్ధారణ పరిశీలించే విధానము, క్లోరినేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, ఈఈ గ్రిడ్ అరుణాకాల్‌రెడ్డి, డీఈఈ అజయ్, ఏఈఈలు జాన్‌ఫ్రెడ్, చందన, అశోక్, నవీన్‌కుమార్, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నాలుగు రోజులుగా వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న వాటర్‌మెన్‌లకు నిర్వహించిన శిక్షణ గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు పాల్గొని శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. శిక్షణ తీసుకున్న సిబ్బంది నిబద్ధతతో పనిచేసి గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ నీటిని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసరావు, డీఈ పాండు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ కరుణాకర్‌రెడ్డి, ఏఈ రవికుమార్, ఎంపీడీఓ హసీం, ఎంపీఓ రాజేష్, ల్యాబ్ టెక్నీషియన్ పరశురాములు, అఖిల్ అహ్మద్, ముత్తయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయం ఆవరణలో గల అన్నదాన వితరణ కేంద్రంలో శుక్రవారం నుంచి డిసెంబర్ 3 వరకు దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదానానికి తొలుత కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, వ్యాపారవేత్త, మునగాలకు చెందిన నల్లపాటి శ్రీనివాస్ గురువారం రూ.41వేల విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల పరిసర ప్రాంతాలకు చెందిన మాలధారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

పరిపూర్ణాచారి మృతి బాధాకరం

సూర్యాపేట : పట్టణానికి చెందిన చేపూరి పరిపూర్ణాచారి(51) అకాల మరణం చెందడం బాధాకరమని ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని 32వవార్డులో పరిపూర్ణాచారి కుటుంబానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్‌లు అందరూ కలిసి రూ.లక్ష 60వేల ఆర్థికసాయాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అక్బర్, ప్రధాన కార్యదర్శి పల్స మహేష్, కోశాధికారి అనిల్, గౌరవ సలహాదారులు యూసుఫ్, రాయపాటి శ్రీను, కుంచారపు నాగిరెడ్డి, రాజు, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఆశవర్కర్ మృతికి సంతాపం

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన ఆశవర్కర్ రాంపాక లక్ష్మి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, వర్దాణం మధుసూదన్, బీఎస్ ముదిరాజ్, మల్యాల నర్సయ్య, వెంకట్‌రెడ్డి, రాములు, శ్రీను, కర్ణాకర్, రవి, లింగమూర్తి, నాగరాజు పాల్గొన్నారు.

పట్టు రైతులకు నైపుణ్య శిక్షణ

గరిడేపల్లి: ఉమ్మడి జిల్లాలో పట్టు పురుగుల పెంపకం(సెరికల్చర్)పై ఆసక్తి గల రైతులకు గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో గల కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)లొ మూడు రోజుల పాటు నిర్వహించనున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని గురువారం కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేష్ ప్రారంభించారు. కేంద్రీయ పట్టు పరిశోధనా కేంద్రం రీజినల్ రీసెర్చ్ సెంటర్, ములుగు ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కేంద్రీయ పట్టు పరిశోధనా కేంద్రం రీజినల్ రీసెర్చ్ సెంటర్ రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. ముత్యాలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టు ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలపై ఎంపిక చేసిన రైతులకు కేవీకే ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పట్టు రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా తగు సహకారం అందిస్తున్నామన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వినోద్‌యాదవ్ మాట్లాడుతూ.. మన దేశంలో పట్టు 39వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయితే డిమాండ్ మాత్రం 65వేల టన్నులు ఉందని అన్నారు. కేవీకే పట్టు పరిశ్రమ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టి. మాధురి పట్టు సాగులో మెలకువల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉషారాణి, రాఘవేందర్, టెక్నికల్ ఆఫీసర్స్, కేవీకే శాస్త్రవేత్తలు డి. ఆదర్శ్, నరేష్, 30 మంది రైతులు పాల్గొన్నారు.